నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

గుజరాత్‌లో మాజీ ఐఏఎస్ అధికారి అరెస్టు

గాంధీనగర్ : రూ. 18.6 కోట్ల విలువైన ప్రభుత్వ గ్రాంట్‌లను ఆరు నకిలీ కార్యాలయాల బ్యాంకు ఖాతాలకు మళ్లించే కుంభకోణంలో భాగమైనందుకు గానూ గుజరాత్‌లోని దాహోద్ జిల్లాలో మాజీ ఐఏఎస్ అరెస్టయ్యారు. గుజరాత్-క్యాడర్ మాజీ అధికారి బి.డి నిమానాకు జిల్లా కోర్టు 4 వరకు పోలీసు కస్టడీకి రిమాండ్ విధించింది. "ఆయన 2019 నుంచి 2022 మధ్య దాహోద్‌లో రాష్ట్ర ప్రభుత్వ గిరిజన ప్రాంత సబ్ ప్లాన్ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నప్పుడు కుంభకోణంలో ఇతర నిందితులకు సహాయం చేశాడని ఆరోపణలున్నాయి. దీంతో అతన్ని అరెస్టు చేశారు" అని పోలీసు సూపరింటెండెంట్ రాజ్‌దీప్‌సింగ్ జాలా తెలిపారు.

రూరల్‌లో పోటెత్తిన ఓటర్లు

హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల సమరం చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించగా.. వాటిని మార్చారు. ఉదయం పోలింగ్ కాస్త మొందకొండిగా సాగినా సాయంత్రానికి కేంద్రాల వద్ద గంటల తరబడి బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగు గంటల వరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకు అందిన సమాచారం మేరకు 63.94 శాతం పోలింగ్ నమోదైంది. ఆ సమయానికి కేంద్రాల్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ శాతం పూర్తి వివరాలు రావడానికి సమయం పడుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. రూరల్ ప్రాంతాల్లో ఓటేసేందుకు ఉదయం నుంచే బారులుతీరారు. నగరంలో మాత్రం ఆలస్యంగా స్పందించారు. పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ నాయకుల మధ్య ఘర్షణలు జరిగాయి. పోలీసులు సర్దిచెప్పి.. చెదరగొట్టారు. ఇబ్రహీంపట్నంలో లాఠీచార్జి చేశారు. ఏజెన్సీ, మారుమూల గ్రామాల్లో కొన్నిచోట్ల పోలింగ్‌ను బహిష్కరించారు. ఏండ్ల తరబడి సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఓటు వేయడానికి నిరాకరించారు. అధికారులు సర్దిచెప్పి పంపించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల సమస్య పరిష్కారానికి బాధ్యత తనదేనంటూ తహసీల్దార్‌తో రాతపూర్వకంగా రాయించుకున్నారు. నల్లమలలో చెంచులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. హిజ్రాలూ తొలిసారి ఓటు వేశారు. మొదటి గంటలోనే ముఖ్య నేతలు, ఉన్నతాధికారులు, ప్రముఖులు ఓటేవారు. ఆదిలాబాద్‌లో ఇద్దరు, పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్‌లో 248 పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సుధాకర్(48) తెల్లవారుజామున మాక్ పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తూ అస్వస్థతకు గురై మరణించారు.

నవతెలంగాణ - విలేకరులు

డబ్బులు ఇవ్వలేదని ....

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల పరిధిలోనీ మున్నూరులో కాంగ్రెస్,బీ ఆర్ఎస్‌లకు మధ్య ఘర్షణ జరిగింది. నల్లమల్లలోని మల్లాపూర్ అలహాబాద్ పరిధిలోని చెంచుపేటలో చెంచులు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్నిచోట్ల రాజకీయ పార్టీలు డబ్బులు ఇవ్వలేదని ఓటర్లు ఓటు వేయబోమని మొండికేశారు. ద్వితీయ శ్రేణి నాయకులు వాళ్లను బతిమలాడి ఎంతోకొంత ఇచ్చి పోలింగ్ కేంద్రాలకు వచ్చేటట్టు చేశారు. సాయంత్రానికి ఎక్కువ మంది ఓటర్లు కేంద్రాలకు చేరుకోవడంతో రాత్రి ఏడు గంటల వరకు పోలింగ్ సాగింది. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని పోలింగ్‌బూత్‌లో ఈవీఎం 30 నిమిషాలపాటు మొరాయించింది. బేతవోలు గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. మోతె మండలంలోని సిరికొండలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు బీఆర్ఎస్ కోదాడ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రాగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఘర్షణ జరిగింది. నకిరేకల్ నియోజకవర్గంలో 20 నుంచి 30 పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగే అవకాశం ఉంది.

రోడ్డు కోసం నిలదీత...

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలింగ్ కేంద్రం లోపల ఉన్న ఓటర్లను చివరి వరకు అనుమతించడంతో రాత్రి 8గంటల వరకు కొనసాగింది. కొన్నిచోట్ల మరింత ఎక్కువ సమయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో పొలం పనులకు వెళ్లే వారు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పట్టణ ప్రాంతాల్లో మాత్రం మధ్యాహ్నం నుంచి పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. ఖానాపూర్ మండలంలోని గుమ్మెన, ఎంగ్లాపూర్, నాయకపుగూడలో కరెంట్, రోడ్డు సౌకర్యం కల్పించాలని మధ్యాహ్నం వరకు నిరసన తెలిపారు. అధికారులు వారిని సముదాయించడంతో పోలింగ్‌లో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని 90వ పోలింగ్ కేంద్రం బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. చెప్పులు, రాళ్ల విసురుకోవడంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి.

రంగారెడ్డి జిల్లాలో..

రంగారెడ్డి జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో సుమారు 57శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో 62శాతం ఓటింగ్ నమోదు కాగా ఈసారి సుమారు 5శాతం ఓటింగ్ తగ్గింది. వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో మొత్తం.69.79శాతం ఓటింగ్ జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 44.3శాతం మాత్రమే శాతం ఓటింగ్ జరిగింది. మైలార్‌దేవ్‌పల్లిలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల మండలంలోని ఆలూరు ఊరెళ్ళ, రేగడిగౌనాపూర్ తదితర గ్రామాలలో రాత్రి 7:30 వరకు పోలింగ్ కొనసాగింది. ఇబ్రహీంపట్నంలోని ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని రాత్రి వరకు ఓటింగ్ కొనసాగింది.

మహేశ్వరం నియోజకవర్గంలో ఉదయం నుంచి 58శాతం ఓటింగ్ జరగక ఉదయం నుంచి ఓటర్లు ఓటింగ్ వేసేందుకు బారులు తీరారు. కొన్ని చోట్ల రాత్రి వరకు ఓటింగ్ సాగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉదయం 9గంటల వరకు వేగంగా జరిగిన పోలింగ్ మధ్యాహ్నం, సాయంత్రానికి ఒక్కసారిగా పడిపోయింది. వికారాబాద్ జిల్లా పరిగిలో ఉదయం 9గంటల వరకు పోలింగ్ మందకోడిగా జరిగింది. అనంతరం వేగంగా పుంజుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ తగ్గగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ పెరిగింది.

ఓటేసిన ట్రాన్స్‌జెండర్స్

వేములవాడ నియోజకవర్గంలో ట్రాన్స్‌జెండర్లు మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో ఏనుగు రాజవ్వ ఓటరు, ఆధార్ కార్డులో పేరు వేరుగా ఉందని ఓటు వెయ్యనివ్వకపోవడంతో ఏడ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలకిషన్ గులాబీ చొక్కాతో పోలింగ్ బూత్ వద్ద కారు గుర్తుకు ఓటు వేయాలని అడిగారని మహిళలు ఆరోపించారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తతకు దారి తీసింది. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి తమ్ముడు.. మున్సిపల్ కార్యాలయం వద్ద ఓటర్లను ప్రభావితం చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు బైటాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కలగజేసుకొని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

మానకొండూర్‌లో ఈవీఎంల మొరాయింపు

కరీంనగర్ జిల్లాలో 69.22శాతం, జగిత్యాల జిల్లాలో 74.87, పెద్దపల్లి జిల్లాలో 69.83, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 71.87శాతం ఓట్లు పడ్డాయి. రాజన్నసిరిసిల్ల జిల్లాలో 144 పోలింగ్ కేంద్రంలో మాక్‌పోలింగ్ నిర్వహించే సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ 247 బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంట పోలింగ్ ఆలస్యమైంది. చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల కేంద్రంలోని 86వ పోలింగ్ కేంద్రంలో వెయ్యికి పైగా ఓటర్లకు సరిపడా సిబ్బంది లేక ఒకటే ఈవీఎం మిషన్ పెట్టడంతో ఓటర్లు చాలా ఇబ్బందులకు గురయ్యారు.

సంగారెడ్డిలో జగ్గారెడ్డి, దుబ్బాకలో రఘునందన్‌రావు నిరసన

సంగారెడ్డిలో పలువురు కాంగ్రెస్ నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. దుబ్బాకలో రఘునందన్‌రావు కూడా స్టేషన్ ముందు ఆందోళన చేశారు. పలు చోట్ల పోలీసులు చెదరగొట్టేందుకు లాఠీలకు పనిచెప్పారు. సిద్దిపేట జిల్లాలోని చింతమడకలో సీఎం కేసీఆర్ దంపతులు, మంత్రి హరీశ్‌రావు దంపతులు సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్‌లోని పోలింగ్ బూత్ నంబరు 114లో ఓటేశారు. సంగారెడ్డి జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు 73.83 శాతం పోలింగ్ నమోదైంది. మెదక్ జిల్లాలో 80.28 శాతం, సిద్దిపేట జిల్లాలో 73.03 శాతం పోలింగ్ నమోదైంది. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువత పెద్ద ఎత్తున ఓటు వేశారు. తూప్రాన్ పరిధిలోని కొల్చారంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకుల్ని కొట్టడాన్ని నిరసిస్తూ వాళ్లు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు.

ఈవీఎంలలో భవితవ్యం...

రాష్ట్ర శాసనసభకు ఎన్నికల ప్రక్రియ గురువారం పూర్తయింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎమ్)లో పార్టీలు, అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమైంది. ఈనెల మూడున అసలు విషయం తేలనుంది. ఈలోపే అధికారం తమదంటే తమదేనంటూ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రకటనలు గుప్పిస్తుండటం గమనార్హం. ఎగ్జిట్‌పోల్స్‌ను చూసి కార్యకర్తలు, నాయకులు నిరాశ చెందకుండా ఉండేందుకే నేతలు ఈ రకమైన ప్రకటనలు గుప్పిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో ధన ప్రవాహం కట్టలు తెంచుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన నేతలు ముక్కున వేలేసుకునేలా అత్యంత ఖరీదైన ఎలక్షన్‌గా ఇది మారింది.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా ధనస్వామ్య పార్టీలన్నీ నియోజకవర్గాల్లో ఓట్ల కోసం డబ్బుల్ని మంచినీళ్ల ప్రాయంలా ఖర్చు పెట్టాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎలక్షన్లలో పోలింగ్ శాతం సుమారు నాలుగు శాతం తగ్గటం గమనార్హం. ఇది ఓటేయటంపై ప్రజల ఆసక్తిని తెలియజేస్తోంది. ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓడతారనే విషయాలను పక్కనబెడితే ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రంలోనే కాదు.. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. గులాబీ, హస్తం పార్టీలు ఈ ఎలక్షన్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సంవత్సర కాలం నుంచి వ్యూహాలు, ప్రతి వ్యూహాలు, విమర్శలు, ప్రతి విమర్శలు, దూషణ భాషణలతో 'తగ్గేదేలే...' అన్నట్టు వ్యవహరించాయి. సీఎం కేసీఆర్ 115 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన ఆగస్టు 21 నాటి నుంచి వాతావరణం మరింత హీటెక్కింది. ఆ తర్వాత కాంగ్రెస్ దశల వారీగా జాబితాలు విడుదల చేయటం, ఆ పార్టీతోపాటు బీఆర్ఎస్ పలువురు అభ్యర్థులను మార్చటం తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. రెండు పార్టీల్లోనూ సీటు దక్కని సిట్టింగులు, ఆశావహులు, చివరి నిమిషంలో బీ-ఫామ్ దక్కని వారి ఏడుపులు, పెడబొబ్బలతో వారం రోజులపాటు నియోజకవర్గాల్లో పలు ఆసక్తికర సన్నివేశాలు రక్తికట్టించాయి. ఇక అక్టోబరు రెండో వారం నుంచి ప్రచారపర్వం మొదలైంది. నవంబరులో అది ఊపందుకుని, ఆ నెల చివరి వారానికి తారాస్థాయికి చేరింది.

ఈ క్రమంలో తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్, ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్... తమ ఘనతను చెప్పుకునేందుకు, తద్వారా ప్రజల మనసులను గెలుచుని, ఆ రకంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించాయి. ఈసారి కూడా ఎలాగైనా గెలిచి, హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ సర్వశక్తులూ ఒడ్డింది. ఇదే సమయంలో తెలంగాణ ఏర్పడ్డాక ఇంతవరకూ 'అధికార బోణీ' కొట్టని హస్తం.. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఇక్కడ గెలవటం ద్వారా కొంతలో కొంత ఊపిరి పీల్చుకోవాలని భావించి ఎన్నికల గోదాలోకి దిగింది. కర్నాటక గెలుపు ఇచ్చిన ఊపూ, ఉత్సాహంతో తెలంగాణలో అధికార పీఠాన్ని కైవసం చేసుకునేందుకు వీలుగా మొదటి నుంచి 'అత్యంత జాగ్రత్త'గా వ్యవహరించింది. ఈ క్రమంలో ఇరు పార్టీలూ... అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి చేరికలు, అసంతృప్తులను

తేలేది మూడున పార్టీలు, అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

గెలుపుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ధీమా

బుజ్జగించటం, వైరి వర్గాలను దగ్గరకు తీయటం, రెబల్స్‌తో నామినేషన్లను ఉపసంహరింపజేయటం, ఆఖరికి పోల్ మేనేజ్‌మెంట్ వరకూ అన్ని విషయాల్లోనూ ఆచితూచి అడుగులేస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఈ మొత్తం సీనులో బీజేపీ చతికిలబడటం ఆ పార్టీకే మింగుడు పడని విషయం. కన్నడ నాట కాంగ్రెస్ గాలితో ఆదిలోనే ఖంగుతిన్న కమలం పార్టీ... ఆ తర్వాత అంతర్గత కుమ్ములాటలతో మరింత చప్పబడింది. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన పెద్ద తలకాయలన్నీ వీడటంతో కమలం రేకులు ఒక్కొటిగా ఊడిపోయాయి.

ఫలితాలు రావటానికి ఇంకా రెండు రోజుల సమయమున్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ తమ క్యాడర్ 'కాన్ఫిడెన్స్ లెవల్స్' దెబ్బతినకుండా చూసుకునేందుకు యత్నించటం చివరి అంకంలో ఆసక్తికర అంశం. 'కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారు.. నూతన సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.. పోడు పట్టాల పంపిణీకి సంబంధించిన ఫైలుపై తొలి సంతకం చేయబోతున్నారు...' అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఒక ప్రకటనను వదిలితే, 'మా పార్టీ నుంచి ఎనిమిది మంది సీఎం రేసులో ఉన్నారు... కానీ లీడర్, కెప్టెన్ మాత్రం నేనే, కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకోవచ్చు...' అంటూ రేవంత్ వ్యాఖ్యానించటం గెలుపుపై ఆయా పార్టీలకున్న ధీమాను, అధికార పీఠంపై ఆశను తెలియజేస్తున్నాయి. చూద్దాం... ఓటరన్న ఎవరికి పట్టం గట్టాడనేది రెండు రోజుల్లో తేలనుంది. అప్పటి వరకూ ఈవీఎమ్‌లకు కాపలా కాసే సెక్యూరిటీ సిబ్బందితోపాటు మనమూ ఎదురు చూద్దాం.

కాంగ్రెస్‌దే గెలుపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఓటమి అంచున ఉన్నప్పుడల్లా కేసీఆర్ స్థానాలు మారుస్తాడని గుర్తు చేశారు. అధికార పార్టీ ప్రలోభాలకు గురిచేసినా వారిని ప్రజలు ఓడించారన్నారు. శ్రీకాంతాచారి ఆత్మకు ప్రగాఢ నివాళి అర్పిస్తున్నట్టు ప్రకటించారు. శ్రీకాంతాచారి డిసెంబర్ 3న తుది శ్వాస వదిలాడని, ఆరోజే ఎన్నికల ఫలితాలు రానున్నాయని తెలిపారు.

సమాజంలోని చైతన్యంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎవరెన్ని రకాలుగా కుట్రలు చేసినా వెనుకడుగు వేయకుండా పోరాడామన్నారు. ఎగ్జిట్ పోల్స్ ఏవీ కాంగ్రెస్‌కు అధికారం రాదని చెప్పడం లేదని కొన్ని స్థానాలు మారుతున్నాయని మాత్రమే చెబుతున్నాయన్నారు. ఫలితాలు తమకు అనుకూలంగా లేవనే కేసీఆర్ మీడియా ముందుకు రాలేదన్నారు. ఇవాళ చంద్రుడికి మబ్బులు పట్టాయి అన్నారు. "ఎగ్జిట్ పోల్స్ తప్పు అంటున్నావ్ కదా ఒకవేళ అవి నిజమైతే నువ్వు ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్తావా" అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. మీడియాకు ఈ రోజు నుంచి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. తాము పాలకులం కాదు సేవకులమని తెలిపారు. 4 కోట్ల మంది ప్రజలు మనకు సేవ చేసుకునే అవకాశం ఇచ్చారన్నారు. మనకు మొదటి, చివరి శత్రువు కేసీఆర్ కుటుంబంలోని ఆ నలుగురేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 25 సీట్లు దాటబోవన్నారు. సమావేశంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు, వేణుగోపాల్ రెడ్డి, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీర్పు ఎటు?

(మొదటిపేజీ తరువాయి)

మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలను సమస్యాత్మకమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించింది.

తగ్గిన పోలింగ్

గత ఎన్నికలతో పోలిస్తే రాష్ట్రంలో పోలింగ్ శాతం గణనీయంగా తగ్గింది. 2014 ఉమ్మడి రాష్ట్రంలో 294 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో 74.68 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో 73.74 శాతం పోలింగ్ జరిగింది.

ఇప్పుడు (2023లో) 63.94 శాతానికే ఓటింగ్ పరిమితమైంది. మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో 60 సీట్లు ఎవరికి వస్తే వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. 2018 ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్‌కు 88 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 19, టీడీపీ 2, బీజేపీ 1, ఎంఐఎం 7 స్థానాల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇద్దరు టీడీపీ సభ్యులు, కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారు.

భూముల అమ్మితే తప్ప సర్కారు నడవదు

ఈటల రాజేందర్

నవ తెలంగాణ- గజ్వేల్

'ప్రస్తుతం ప్రభుత్వ భూములు అమ్మితే తప్ప సర్కారు నడవదు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతినెలా ఏదో ఒక చోట ప్రభుత్వ భూములు అమ్మితేనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. పెన్షన్స్ ఇతర వాటికి డబ్బులు ఇవ్వలేకపోతున్నారు' అని ఈటల రాజేందర్ అన్నారు. గురువారం సాయంత్రం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఆయన పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే ప్రజల భూములను తీసుకోవాలి లేదా ప్రభుత్వ భూములు అమ్మితే తప్ప కేసీఆర్‌కు సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. సంక్షేమ పథకాలన్నీ భూముల అమ్మకాలతో వచ్చిన డబ్బులనే పేదలకు పంచుతున్నారని తెలిపారు. మద్యం రూపంలో ప్రజల నుంచి కేసీఆర్ డబ్బులు లాగుతున్నారని విమర్శించారు.

ICICI Home Finance | **కార్పొరేట్ ఆఫీసు:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, ఆంధేరి-కూర్ల రోడ్, ఆంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.

బ్రాంచ్ ఆఫీసు: 2వ అంతస్తు పార్ట్‌ఏ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072

(రూల్ 8(6) నియమం చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటి ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది**, అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఏవిని ఉన్నదో	బాకీపడిన మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి తనిఖీచేయు తేదీ & సమయం	ఇ-వేలం తేదీ & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	మహమ్మద్ అబ్దుల్ వహీద్ (రుణగ్రహీత), అనీస్ ఫతిమా (సహ-రుణగ్రహీత), రుణ ఖాతా నెం. LHSEC00001358556 & LHSEC00001358555	ఫ్లాట్ నెం.403, నాల్గవ అంతస్తు, పట్టపు ఎన్‌క్లేవ్, ఎం నెం.10 3 291 9 విజయ్‌నగర్ కాలనీ, హైదరాబాద్, హైదరాబాద్-500057	రూ. 49,93,811/- 17 నవంబర్, 2023 నాటికి	Rs. 40,67,820/- Rs. 4,06,790/-	11 డిసెంబర్, 2023న ఉ.11.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు	19డిసెంబర్, 2023న మ.02.00 గం.ల నుండి 3.00గం.ల వరకు.

ఆన్‌లైన్ వేలం అనునది మా వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**యూఆర్ఎల్ లింక్**-https://BestAuctionDeal.com) పై నిర్వహించబడును. తాకట్టుదారులు/ నోటీసీలకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను **18 డిసెంబర్, 2023న సా.5.00గం.లకు** ముందుగా చెల్లింపుకు చివరి అవకాశం ఇవ్వబడినది, లేనిచో ఈ సెక్యూర్డు అసెట్ షెడ్యూలు ప్రకారం విక్రయించబడును.

నిర్ణీత బిద్దరుదారులు ధరావత్తు (ఈఎండి)ను ఆర్టీజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ రిఫర్ చేయండి) **18 డిసెంబర్, 2023న సా.4.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు పార్ట్ ఏ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072** వారికి సమర్పించాలి. నిర్ణీత బిద్దరుదారులు రిజిస్ట్రేషన్ ఫారం& బిడ్ నియమ నిబంధనల ఫారం యొక్క సంతకంచేసిన కాపీని కూడాను **18 డిసెంబర్, 2023న సా.5.00గం.లకు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు పార్ట్‌ఏ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072** వారికి సమర్పించాలి. ధరావత్తును **హైదరాబాద్** వద్ద చెల్లించబడునట్లు **'ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్'-వేలం** వారి పేరున జాతీయ/ షెడ్యూల్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)ని తీయాలి.

తనిఖీ, వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు దాఖలుచేయుటకు సంబంధించిన ఏదేని తదుపరి స్పష్టీకరణలకు సంబంధించి దయచేసి **ఐసిఐసిఐ హో